ఆర్టీసీ డిపోలో రక్తదాన శిబిరం

రక్తదాన శిబిరంలో పాల్గొన్న డ్రైవర్లు

కామారెడ్డి, జనవరి 24 : పట్టణంలోని ఆర్టీసీ డిపోలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా శారీరకంగా ,మానసికంగా ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఎటువంటి ఒత్తిడి, అలజడికి లోనవకుండా బస్సు నడపాలని సూచించారు. అనంతరం అత్యుత్తమ డ్రైవర్లు, మెకానిక్‌లను సత్కరించారు. డిపో మేనేజర్ ఇందిర, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మహేశ్, మెటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ నాగలక్ష్మి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

సౌత్ క్యాంపస్‌లో..

సౌత్ క్యాంపస్‌లో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

భిక్కనూరు,జనవరి 24: మండలంలోని టీయూ సౌత్ క్యాంపస్‌లో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్ తెలిపారు. సౌత్ క్యాంపస్ ఎకో క్లబ్ , మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కు చెందిన డాక్టర్ రోనాల్డ్ రోస్ హెల్త్ సొసైటీ బ్లడ్ సెంటర్లు సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో అధ్యాపకులు యాలాద్రి , నారాయణ, నర్సయ్య, వైశాలి, రమాదేవి తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

రేషన్ డీలర్ల నూతన కార్యవర్గం

నియామక పత్రం అందుకుంటున్న నూతన కార్యవర్గ సభ్యులు

నస్రుల్లాబాద్, జనవరి 24: మండల రేషన్ డీలర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంకోల్ తండా డీలర్ కిషన్, గౌరవ అధ్యక్షుడిగా నెమ్లి డీలర్ దత్తు, ప్రధాన కార్యదర్శిగా అంకోల్ డీలర్ నరేశ్, కార్యదర్శిగా బస్వరాజ్, సలహాదారులుగా బలరాం,దశరథ్, ఆసీఫ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నిలదీతలు, నిరసనలు

- రసాభాసగా మారిన గ్రామసభలు
- అనర్హుల ఎంపికపై గ్రామస్తుల ఆగ్రహావేశాలు
- అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించిన ప్రజలు

నమస్తే తెలంగాణ యంత్రాగం, జనవరి 24 : జిల్లాలోని పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలు రసాభాసగా మారాయి. సంక్షేమ పథకాలకు అనర్హులను ఎంపిక చేయడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. జాబితాలో అధికారులపై ప్రశ్నల వర్షం కురిపిస్తూ నిలదీశారు.

నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్‌పేట, గోలిలింగాల, మేల కుంట తండా, చిన్న ఆత్మకూర్, కన్నారెడ్డి, జప్తిజాన్కంపల్లి, మాస న్‌పల్లి, బొల్లారం, జలాల్‌పూర్ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామస భలను నిర్వహించారు. గోపాల్‌పేటలో నిర్వహించిన గ్రామస భను ప్రజలు అడ్డుకున్నారు. అర్హులకు ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు కాలేదని, ధనికులకు ఎలా ఇచ్చారని అధికారులను నిలదీశారు. మహిళలు అధికారులతో గొడవకు దిగారు. పోలీసులు వచ్చి వారిని సముదాయించారు. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన జాబితాను చదివి వినిపిస్తున్నామని అధికారులు తెలిపారు. పంచా యతీ కార్యదర్శులు సర్వే చేశారని చెప్పడంతో.. ప్రభుత్వ పథకా లకు పేదలను ఎందుకు మరిచిపోయారని ప్రశ్నించారు. ఆన్‌లై న్‌లో తప్పిదం జరిగి ఉండవచ్చని పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య, ఆర్ఐ మహ్మద్ తెలిపారు. అధికారులు తప్పు చేసినందున నెల జీతం వదులుకోవాలని గ్రామస్తులు హెచ్చరించారు. పేదవారికి కాకుండా ధనవంతులకే సేవ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సుమారు గంటపాటు గ్రామసభను అడ్డుకున్నారు. ఎంపీడీవో ప్రభాకర్, ఏఎస్సై ఉమేశ్ ఆందోళనకారులనను సముదాయిం చారు. అర్హులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని చెప్పడంతో వారు శాంతించారు. కొత్తగా దరఖాస్తులను స్వీకరించారు.

లింగంపేట మండలంలోని బాయంపల్లి, కొయ్యగుండుతండా, లింగంపల్లి ఖుర్దు, మోతె, ముస్తాపూర్, నల్లమడుగు, నల్లమడుగు పెద్దతండా, ఎల్లమ్మతండా, ఎల్లారంలో గ్రామసభలు నిర్వహిం చారు. లబ్ధిదారుల జాబితాను అధికారులు చదివి వినిపించారు. పేర్లు లేనివారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎల్లమ్మ తండాలో నిర్వహించిన గ్రామసభలో ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ పాల్గొన్నారు.

మాచారెడ్డి మండలంలోని గజ్యానాయక్‌తండా ఎల్లంపేట గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. అధికారులు సమయానికి రాకపోవడంతో గ్రామసభలు ఆలస్యమయ్యాయి. గ్రామసభల్లో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. అర్హుల పేర్లు ఇంగ్లిష్‌లో ఉండడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు.

బీబీపేట గ్రామ సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా సముదాయిస్తున్న పోలీసులు

నస్రుల్లాబాద్ మండలం మైలారం గ్రామంలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

చిన్నమల్లారెడ్డిలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

బాన్సువాడ మండలం లోని తాడ్కోల్, కోనాపూర్, సోమ్లానాయక్ తండా గ్రామాల్లో శుక్రవారం పంచాయతీ ఆవరణలో గ్రామస భలు ఏర్పాటు చేశారు. రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో గ్రామస్తులు అధికారుల ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందు తాయని, గ్రామసభలో దరఖాస్తులు చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, డీఈవో రాజు సూచించారు.

బీబీపేట గ్రామ సభ రసాభాసగా మారింది. ఎంపిక జాబితాలో అర్హుల పేర్లు రాకపోవడంతో గ్రామస్తులు అధికారులను నిలదీ శారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ఏఎస్సై మధుసూదన్‌రావు, పోలీస్ సిబ్బంది నాయకులను సముదాయించారు. అర్హులం దరికీ ప్రభుత్వ పథకాలను అందేలా చర్యలు తీసుకుంటా మని స్పష్టంచేశారు.



గోపాల్‌పేటలో గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న మహిళలు

దోమకొండ గ్రామసభలో జాబితాలో అర్హుల పేర్లు లేక పోవడంతో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. అర్హు లైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎంపీ డీవో ప్రవీణ్‌కుమార్ వారిని సముదాయించారు.

నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో నిర్వ హించిన గ్రామ సభలు వాడి వేడిగా కొనసాగాయి.బీర్కూర్ మండలం బీర్కూర్, రైతునగర్,బీర్కూర్ తండా, నస్రుల్లాబాద్ మండలం మైలారం, నెమ్లి, రాములగుట్ట తండా, బస్వాయిపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. మైలారం గ్రామ సభలో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. గ్రామంలో ఇండ్లు ఉన్నవారికి మళ్లీ మంజూరయ్యాయని, అర్హులైన వారికి ఇండ్లు మంజూరు కాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉపాధిహామీ పనులు 20 రోజులు చేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామ నడం ఏ విధంగా సమర్థనీయమని ప్రశ్నించారు.

కామారెడ్డి మండలం గర్గుల్, చిన్నమల్లారెడ్డి గ్రామాల్లో గ్రామస భలు నిర్వహించారు. చిన్నమల్లారెడ్డి గ్రామసభలో గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలన పథకాలకు అర్హులను ఏ పద్ధతిన ఎంపిక చేశారని,రైతు భరోసాకు ఎవరిని ఎంపిక చేశారంటూ నిలదీశారు. ప్రజాపాలన పథకం పేరుతో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులను ఎంపిక చేయ కుండా అనర్హులను ఎలా ఎంపిక చేశారంటూ మండిపడ్డారు. దీంతో సభలో గందరగోళం నెలకొన్నది. దేవునిపల్లి ఎస్సై తన సిబ్బందితో వచ్చి గ్రామస్తులను సముదాయించారు. అనంతరం నిర్వహించిన సభలో అదనపు కలెక్టర్ విక్టర్ పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపిక చేసిన జాబితాపై అభ్యం తరాలు ఉంటే తెలుపాలని సూచించారు.

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ – జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

బిచ్కుంద, జనవరి 24: రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ అని, వాటి కోసం దరఖాస్తులు స్వీకరిస్తా మని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. జుక్క ల్‌లో తహసీల్దార్ హిమబిందు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఈనెల 26వ తేదీన లబ్ధిదారు లకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాను అందజేస్తుందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

జుక్కల్ లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

అర్హులందరికీ లబ్ధి చేకూర్చాలి

కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి, జనవరి 24 : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ అందించాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 36 వ వార్డులో ప్రజాపాలన వార్డు సభలో కలెక్టర్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులైన పేదల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన ఇందూప్రియ, ఆర్డీవో రంగనాథ్‌రావు, మున్సిపల్ కమి షనర్ స్పందన, కౌన్సిలర్ లతా శ్రీనివాస్, మున్సిపల్ డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం.. – అదనపు కలెక్టర్ విక్టర్

గాంధారి, జనవరి 24: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా అదనపు కలెక్టర్ వి.విక్టర్ అన్నారు. గాంధారి మండలంలోని కరక్‌వాడీ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల లబ్ధిదారులకు ఈనెల 26వ తేదీ నుంచి పథకాలు అందుతాయని తెలిపారు. మండలంలోని సీతాయిపల్లి గ్రామసభలో ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ పాల్గొన్నారు. మండల ప్రత్యేకాధికారిణి లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ సతీశ్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, ఏఈవో సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని 36వ వార్డులో ఏర్పాటు చేసిన గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

గాంధారి మండలం కరక్‌వాడీ గ్రామసభలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విక్టర్

కడుపు నొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య

నస్రుల్లాబాద్, జనవరి 24: మండలంలోని కంశెట్‌పల్లి గ్రామానికి చెందిన లింగాల సుగుణ (50) పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నట్లు స్థానిక ఎస్సై లావణ్య తెలిపారు. సుగుణ కొన్నేండ్లుగా కడుపు నొప్పితో బాధపడుతున్నదని పేర్కొన్నారు. ఆమె కూతురు ఓ ప్రైవేట్ దవాఖానలో పని చేస్తున్నదని తెలిపారు. ఈ నెల 22వ తేదీన ఇంట్లో ఎవరూలేని సమయంలో సుగుణ పురుగుల మందు తాగడంతో బాన్సువాడ దవాఖానకు, మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి నిజామాబాద్ దవాఖానకు తరలిం చారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కళాశాలలో జాతీయ బాలికా దినోత్సవం

కామారెడ్డి, జనవరి 24 : కామారెడ్డి పట్టణం లోని శ్రీ సాందీపని జూనియర్ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలికలపై అవగా హన కల్పించారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యసమితి సభ్యురాలు ప్రత్యూషరెడ్డి మాట్లాడుతూ.... ఆడపిల్ల అంటే మరో అమ్మ అని, ఆడపిల్లను చంపుకుంటే మరెన్నో బంధాలకు దూరమై నట్టే అని పేర్కొన్నారు.బాలికలను భారంగా, మగ బిడ్డను ఉద్దరించే వాడిగా చూసే పరిస్థి తులు వచ్చాయన్నారు. ఆడపిల్ల పుడితే ఆడ వారే జీర్ణించుకుంటలేరని ఆవేదన వ్యక్తంచే శారు.

దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథరపీ

నిజాంసాగర్, జనవరి 24: మహ్మద్‌నగర్ జడ్పీహెచ్ఎస్‌లో ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు శుక్రవారం ఫిజియోథెరపీ నిర్వహించినట్లు డాక్టర్ అరుణ్ కుమార్ తెలి పారు. కార్యక్రమంలో హెచ్ఎం మధుసూదన్ రాజు, కాంప్లెక్స్ సీఆర్పీ శంకర్‌గౌడ్, ఐఆర్పీలు సునీల్, సాయిలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ ఆదాయం పెంచాలి

సమావేశంలో పాల్గొన్న ఏఎంసీ చైర్‌పర్సన్ రజితారెడ్డి, సభ్యులు

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 24: ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ పాలకవర్గ సాధారణ సమా వేశం చైర్‌పర్సన్ రజితారెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. మార్కెట్ కమిటీ ఆదాయం పెంచేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ప్రభుత్వ రంగ సంస్థల నుంచి మార్కెట్ కమిటీకి వచ్చిన ఆదాయంపై చర్చించారు. మార్కెట్ కమిటీ స్టడీ టూర్ కోసం తీర్మానం చేశారు. సమావేశంలో ఏఎంసీ ఉపాధ్యక్షుడు రాజు, సభ్యులు శంకరయ్య, గంగారెడ్డి, పూల్‌సింగ్, నాగేశ్వర్, లక్ష్మణ్, గోపాల్, లక్ష్మీనారాయణ, కార్యదర్శి శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 24: పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశా లలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలోని 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. 6,7,8,9వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 23వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని, ఇందుకోసం https:/tgcet.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కామారెడ్డిలోని కలెక్టరేట్‌లో ప్రవేశ పరీక్ష కోసం ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

PASSPORT LOST

★ నేను మహ్మద్ తౌసిఫుద్దిన్ (MOHAMMAD TOUSIFUDDIN) తండ్రి పేరు: ఫసియుద్దిన్ (MOHAMMAD FASIUDDIN) ఇ.నెం.1-13-388 వినాయక్‌నగర్, నిజామాబాద్ T.G., నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.7093577 గలది. నిజామాబాద్‌లోని బర్కత్‌పురలో ఇల్లు మారుతున్నప్పుడు ఎక్కడో పడిపోయినది. కావున దొరికినవారు ఈ నెంబర్‌కు తెలియజేయండి. సెల్: 7075167599
NTZ-338296

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్ : 91827 77590

WANTED

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బిచ్కుంద ప్రభుత్వ దవాఖాన తనిఖీ

బిచ్కుంద, జనవరి 24: బిచ్కుంద ప్రభుత్వ దవాఖానను వికారాబాద్ పీడియాట్రిక్ ప్రొఫెసర్ శిరీషతో కలిసి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు శుక్రవారం తనిఖీ చేశారు. దవాఖానలోని రికార్డులను పరిశీ లించి, ల్యాబ్‌లో చేస్తున్న పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దవాఖానలోని ఆప్టమల్ కేర్ సెంటర్ మూసి ఉందని సిబ్బందిని ప్రశ్నించగా.. పీడియాట్రిక్ డాక్టర్ లేకపోవడంతో మూసి ఉంచామని వారు తెలిపారు. దవాఖానలోని డయాల సిస్ సెంటర్‌లో రోగులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. రోగులకు అందుబా టులో ఉంటూ సేవలను అందించాలని వైద్యు లకు సూచించారు. అనంతరం మండల కేంద్రం లోని గ్రంథాలయ ఆవరణలో నిర్మిస్తున్న నూతన భవనాన్ని పరిశీలించారు. పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు. అనంతరం పాఠకులతో మాట్లాడి సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకు న్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ శంకర్, డీసీసీబీ మాజీ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, నాయకులు గంగాధర్, గోపాల్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, నాగ్‌నాథ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్‌లో వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

ప్రమాదవశాత్తు కాలువలో పడి బాలుడి మృతి

నిజాంసాగర్, జనవరి 24: ప్రమాదవశాత్తు కాలువలో పడి బాలుడు మృతిచెందిన ఘటన మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకున్నది. ఎస్సై శివకుమార్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గోస్కి సందీప్(13) అదే గ్రామానికి చెందిన ఎర్రోళ్ల స్వామితో కలిసి పొలానికి వెళ్లాడు. స్వామి పొలం వద్ద మోటరు స్టార్ట్ చేయడా నికి వెళ్లగా.. పక్కడే ఉన్న నాగమడుగు ఎత్తిపోతల పథకం కాలువలో సందీప్ కాలుజారి పడిపోయాడు. స్వామి ఇచ్చిన సమాచారంతో గ్రామస్తులు కాలు వలో వెతకగా సందీప్ మృతదేహం లభించింది. మృతుడి తల్లి బాలమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

వివరాలు సేకరిస్తున్న ఎస్సై శివకుమార్

సోలార్ యూనిట్ ఏర్పాటు కోసం సర్వే

నాగిరెడ్డిపేట, జనవరి 24: మండలంలోని తాండూర్ గ్రామ శివా రులో ఉన్న ప్రభుత్వ భూమిలో సోలార్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు కోసం శుక్రవారం సర్వే నిర్వహించినట్లు గిర్దావర్ మహ్మద్ తెలిపారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం మండల మహిళా సమాఖ్యకు నాలుగు ఎకరాలు కేటాయించాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. దీంతో తాండూర్ శివారులోని సర్వే నంబర్ 86లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి, సర్వే చేపట్టినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో ఆ భూమిని సోలార్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటుకు కేటా యించినట్లు పేర్కన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ కరుణాకర్, జూనియర్ అసిస్టెంట్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదవాలి

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 24: విద్యార్థులు బాగా చదవాలని మం డల విద్యాధికారి వెంకటేశం సూచించారు. మండలంలోని సోమి ర్యాగడి తండా ప్రాథమిక పాఠశాలను ఆయన శుక్రవారం సంద ర్శించారు. ఈ సందర్భంగా 3,4వ తరగతుల్లోని విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులు ఇంగ్లీషును తప్పులు లేకుండా చదవడంతో ఉపాధ్యాయులను అభినందిం చారు. ఆయనతోపాటు హెచ్ఎం మల్లిబాబు, ఉపాధ్యాయుడు హరినాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

డబుల్ బెడ్ రూమ్‌లు అందజేయాలి

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 24: డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్ధి దారులకు అందజేయాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావ్‌కు ఎల్లా రెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ శుక్రవారం వినతిపత్రం అంద జేశారు. ఎల్లారెడ్డి శివారులో నిర్మించిన డబుల్ ఇండ్లను జనవరి 26న పంపిణీ చేయాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్ జంగం నీలకంఠం అప్ప, స్థానిక నాయకులు నునుగొండ శ్రీనివాస్, మంచిర్యాల విద్యాసాగర్ ఉన్నారు.

బడిబయటి విద్యార్థుల గుర్తింపు

ఎల్లారెడ్డి రూరల్/ లింగంపేట, జనవరి 24: ఎల్లారెడ్డి మండలంలోని మీసన్‌పల్లి గ్రామం లో ఇటుక బట్టీల వద్ద ఉన్న నలుగురు బడీడు పిల్లలను శుక్రవారం గుర్తించినట్లు సీఆర్పీ మహేశ్ తెలిపారు. బడీడు పిల్లలను పాఠశా లల్లో చేర్పించేందుకు సర్వే చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సర్వే ఈనెల 30వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఇటుకబట్టీల వద్ద పిల్ల లను స్థానిక ప్రైమరీ పాఠశాలల్లో చేర్పించను న్నట్లు ఆయనతోపాటు సీఆర్పీ విజయలక్ష్మి తెలిపారు. లింగంపేట మండలంలోని ఎల్లమ్మ తండా, ముస్తాపూర్, గాంధీనగర్, సురాయి పల్లి, సురాయిపల్లి తండాల్లో శుక్రవారం బడి బయటి విద్యార్థుల గుర్తింపు కోసం సర్వే నిర్వ హించినట్లు మండల విద్యాశాఖ అధికారి షౌకత్ అలీ తెలిపారు. సురాయిపల్లి తండాలో ఇద్దరు, ఎల్లమ్మ తండాలో ఇద్దరు బడి బయటి చిన్నారులను గుర్తించారని అన్నారు. చిన్నా రుల తల్లిదండ్రులకు చదువు ఆవశ్యకతను వివరించి, విద్యార్థులను వారి వయస్సు ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నట్లు తెలిపారు. శెట్పల్లిసంగారెడ్డి, లింగంపేట గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇద్దరు విద్యార్థులను చేర్పించినట్లు ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీలు గంగా ధర్, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలి

లింగంపేట, జనవరి 24: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించనున్న మంద కృష్ణ మాదిగ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నెల్లూరి గంగారాం కోరారు. లింగంపేట మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ఫిబ్రవరిలో హైదరాబాద్ నగరంలో నిర్వహించనున్న వేయి గొంతుకలు.. లక్ష డప్పులు బహిరంగ సభ విజయవంతం కోసం నిజామాబాద్‌లో సన్నాహక సభను నిర్వహిం చనున్నట్లు తెలిపారు. సభకు ఉమ్మడి నిజామా బాద్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో మాదిగలు తరలిరావాలని కోరారు. విలేకరుల సమావే శంలో నాయకులు మన్నె బాలయ్య, భూపతి, లెగ్గల రాజు, అల్లూరి, సైదయ్య, గణేశ్ తదిత రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నూతన కార్యవర్గాలు ఎన్నిక

రామారెడ్డి, జనవరి 24: పద్మశాలీ సంఘం రామారెడ్డి గ్రామ నూతన కార్యవర్గాన్ని కుల స్తుల ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా దోమల శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా కాముని కృష్ణ, ప్రధాన కార్యద ర్శిగా సుప్పని రవి, కోశాధికారిగా భూపతి, మెడి కల్ శ్రీనివాస్, ఆడిటర్‌గా కోమటి దుర్గాప్రసా ద్‌తోపాటు కార్యవర్గ, శిక్షణ సమితి సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా స